www.nagaranijam.com
PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం


www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక : 257 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 6 శనివారం, డిసెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 257 | Rangareddy | Editor : Yela.Purushotham | 6 Saturday, December 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# కందకట్ల సిద్దురెడ్డి అందరికీ ఆదర్శప్రాయుడు



- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రశంస
- శంషాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద 25 లక్షల సొంత నిధులతో బాస్కెట్ బాల్ గ్రౌండ్ తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించిన కందకట్ల
- సామాజికవేత్త సిద్దు రెడ్డిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- సామాజికవేత్త సిద్దు రెడ్డి సేవా కార్యక్రమాలపై ప్రముఖ ఎన్నారై ఇఫ్తేకార్ అహ్మద్ షరీఫ్ ప్రశంసల జల్లు



**రాజేంద్రనగర్,డిసెంబర్ 5 (నగరనిజం ప్రతినిధి):** సామాజిక సేవే లక్ష్యంగా పెట్టుకొని సొంత నిధులతో ప్రభుత్వ బడులతోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి అందరికీ ఆదర్శప్రాయుడని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. డబ్బులు అందరూ సంపాదిస్తారని కానీ సంపాదించిన డబ్బులను సమాజ సేవ కోసం ఉపయోగించేది కొందరు మాత్రమేనని, వారిలో కందకట్ల సిద్దు రెడ్డి ముందు వరుసలో ఉండడం అందరికీ ఆదర్శనీయమన్నారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి సామాజిక సేవా కార్యక్రమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న విషయం తెలిసిందే. తల్లి కందకట్ల బుచ్చమ్మ రెక్కల కష్టంతో సర్కారు బడిలో చదివి ఉన్నత స్థితికి చేరుకున్న కందకట్ల సిద్దు రెడ్డి.... నేడు గొప్ప సామాజికవేత్తగా ఎదిగారు. ఖర్చుకు వెనుకాడకుండా సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని ఆయన సర్కారు బడులను సింగారించడానికి ఉపయోగిస్తున్నారు. తన రెక్కల కష్టంతో ఉన్నత స్థితికి చేరుకున్న కొడుకు సిద్దు రెడ్డి సామాజిక సేవ కోసం పరితపిస్తుండడం చూసి ఆయన తల్లి కందకట్ల బుచ్చమ్మ ఆనంద భాష్పాలు రాలుస్తోంది.సామాజిక సేవలో ముందుకు సాగుతున్న కన్న కొడుకును చూసి మురిసిపోతోంది బుచ్చమ్మ. అయితే ఇప్పటివరకు సొంత నిధులతో సర్కారు బడులను తీర్చిదిద్దుతూ వస్తున్న కందకట్ల సిద్దు రెడ్డి..






తాజాగా శంషాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివ ృద్ధిపై ద ృష్టి సారించారు. కళాశాలలో విద్యార్థులు ముఖ్యంగా బాలికలు పడుతున్న బాధలు చూసి చలించిపోయిన సిద్దు రెడ్డి.... నేను సైతం అంటూ కళాశాల లో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పన కోసం నడుం బిగించారు. ఈ మేరకు 25 లక్షల రూపాయలు వెచ్చించి కళాశాలలో విద్యార్థుల కోసం బాత్రూంలను నిర్మించడమే కాకుండా తాగేందుకు ఫిల్టర్ నీటి సదుపాయాన్ని కల్పించారు. అంతేకాకుండా కళాశాల ఆవరణలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బాస్కెట్ బాల్ గ్రౌండ్ ను అందంగా నిర్మించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు అమెరికాలో ప్రముఖ ఎన్నారై, అమెరికాలో ద్వంద్వ పౌరసత్వం కలిగిన తొలి భారతీయుడు ఇఫ్తేకార్ అహ్మద్ షరీఫ్ అలియాస్ రఫిక్ బాయ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి బాస్కెట్ బాల్ గ్రౌండ్ తో పాటు మంచినీటి ఫిల్టర్, విద్యార్థుల కోసం నిర్మించిన బాత్రూంలను ప్రారంభించారు. ఈ సందరరేగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... డబ్బులు సంపాదించడం గొప్ప కాదని, సంపాదించిన దానిని సమాజ సేవ కోసం ఉపయోగించడం గొప్ప అని అభిప్రాయపడ్డారు. భూమ్మీద మనం ఎన్ని డబ్బులు సంపాదించినా సరే పోయే నాడు ఏమీ తీసుకెళ్లలేమని, ఈ భూమి మీద విద్య మాత్రమే శాశ్వతమని ప్రకాష్ గౌడ్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి విద్య ప్రాముఖ్యతను గుర్తించి సొంత ఖర్చులతో లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతుండడం అభినందనీయమన్నారు. పాలమాకుల్ వద్ద ప్రభుత్వ గురుకుల పాఠశాలను కార్పొరేట్ హంగులతో తీర్చిదిద్దడానికి ఖర్చుకు వెనుకాడకుండా సిద్దు రెడ్డి చేస్తున్న క ృషి ఎనలేనిది అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ కందకట్ల సిద్దు రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. సిద్దు రెడ్డి సామాజిక సేవా కార్యక్రమాల అమలు కోసం ఆయన వెంట ఉండి క ృషి చేస్తున్న గొల్లపల్లి యువనేత కొడిగంటి ప్రశాంత్ రెడ్డిని సైతం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందనలతో ముంచెత్తారు.

## కందకట్లపై ఎన్నారై ఇఫ్తేకార్ అహ్మద్ షరీఫ్ ప్రశంసల జల్లు

సొంత డబ్బులతో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న కందకట్ల సిద్దు రెడ్డి పై ప్రముఖ ఎన్నారై ఇఫ్తేకార్ అహ్మద్ షరీఫ్ ప్రశంసల జల్లు కురిపించారు. తన బాల్యం మొత్తం శంషాబాద్ లోనే కొనసాగిందన్న ఆయన.... శంషాబాద్ హై స్కూల్ మైదానంలోనే తాను చిన్నప్పుడు ఆటలు ఆడుకునే వాడినని గుర్తు చేసుకున్నారు. శంషాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సొంత ఖర్చులతో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బాస్కెట్ బాల్ గ్రౌండ్ ను నిర్మించిన సిద్దు రెడ్డిని ఎన్నారై ఇఫ్తేకార్ అహ్మద్ షరీఫ్ ఎంతగానో అభినందించారు. ఈ సందరరేగా సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు సిద్దు రెడ్డి తల్లి కందకట్ల బుచ్చమ్మ, తదితర స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులను కళాశాల విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, కొడిగంటి చంద్రారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు సంజయ్ యాదవ్, జహంగీర్ ఖాన్, మేకల వెంకటేష్ ముదిరాజ్, వై కుమార్, తాజ్ బాబా, అజయ్, చేవెళ్ల కవితా ప్రసాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, స్థానిక నేతలు కొడిగంటి ప్రశాంత్ రెడ్డి,జిబి సుభాష్, కొత్త శ్రీనివాస్ గుప్తా తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ..





- అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన తాండూరు పట్టణం..

**నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 5:::**వికారాబాద్ జిల్లా తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం తాండూరులోని ఆయన నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది.అత్యంత శాస్త్రోక్తంగా, నియమ నిష్టలతో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజకు వందలాదిగా అయ్యప్ప స్వాములు, భక్తులు తరలిరాగా.. స్వామి భజనలు, సంకీర్తనలు పలుకుతూ అక్కడి వాతావరణం కనులపండుగగా మారింది.ఈ సందరరేగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ "అయ్యప్ప స్వామి ఆశీస్సులతో తాండూరు ప్రజలు సుభిక్షంగా ఉండాలని.. నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో శుభం చేకూరాలి, శాంతి–సౌభాగ్యాలు వెల్లివిరియాలి" అంటూ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పలు సంఘాల ప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఈశ్వర్ మరణానికి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కారణం

- కేటీఆర్ ఆరోపణ



**హైదరాబాద్,నగరనిజం-శ్రీసాయి** ఈశ్వర్ మ ృతికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన దారుణ మోసానికి ఈశ్వర్ నిండు ప్రాణం బలైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి మోసం చేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతాది 4లో



# కత్తెర గుర్తుకే మన ఓటు

- జంగ లక్ష్మమ్మ నరసింహ యాదవ్ గెలుపు లక్ష్యంగా ప్రచారం వేగం





**షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 5 నగర నిజం** నందిగామ మండల పరిధిలోని అంతిరెడ్డిగూడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి జంగ లక్ష్మమ్మ నరసింహ యాదవ్ తరఫున ప్రచారం జోరందుకుంది. మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్ పాల్గొని కత్తెర గుర్తుకు ఓటేయాలని గ్రామస్తులను కోరారు. ఇంటింటా ప్రచారం సందర్భంగా లక్ష్మమ్మ గ్రామస్థులతో మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం తాను పనిచేస్తానని హామీ ఇచ్చారు. శుద్ధి నీరు, రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, పేదల సంక్షేమం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని అమలు చేస్తానని తెలిపారు. ఈ ప్రచారంలో స్థానిక నాయకులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. డిసెంబర్ 11న జరగనున్న ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటేసి జంగ లక్ష్మమ్మ నరసింహ యాదవ్‌ను విజయం సాధింపజేయాలని నేతలు, మద్దతుదారులు గ్రామ ప్రజలను కోరుతున్నారు.

## మేక గూడా గ్రామంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి మంజుల రెడ్డి గుర్తు ఉంగరం గుర్తుకు ఓటేద్దాం: మంజులరెడ్డిని గెలిపిద్దాం





**షాద్ నగర్, 5 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని మేకగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కంకంటి మంజుల రెడ్డి తరఫున ఉంగరం గుర్తుకు మద్దతుగా ప్రచారం జోరుగా కొనసాగుతోంది. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల ఆశీర్వాదం కోరుతున్నారు. ఈ సందర్భంగా మంజుల రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, శుభ్రమైన నీరు, రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజ్ వంటి ప్రాథమిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల మద్దతుతో విజయం సాధించి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు. గ్రామస్తులు కూడా మంజుల రెడ్డికి మద్దతు తెలియజేస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నోముల పద్మారెడ్డి, మేక గూడ వార్డు సభ్యులు అభ్యర్థులు డి కుమార్, శ్రీనివాస్ రెడ్డి, యం శేఖర్, కే స్వప్న సత్యం రెడ్డి, కే అనుష్క మల్లేష్, యం మోహన్, ఏ శేఖర్ రెడ్డి, మరియు గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, అనంత రెడ్డి, కే శంకరయ్య, ఎల్లారెడ్డి, లింగం నాయక్, గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రామానుజాపూర్ పంచాయతీపై బీజేపీ జెండా ఎగరేస్తాం





- కొమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి
- కవేలిగూడ వద్ద బీజేపీ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి ముడావత్ లావణ్య దేవేందర్ తరపున శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం
- బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థించిన సర్పంచ్ అభ్యర్థి లావణ్య దేవేందర్

**రాజేంద్రనగర్,డిసెంబర్ 5 (నగరనిజం ప్రతినిధి):** ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో శంషాబాద్ మండలం లోని రామానుజాపూర్ గ్రామపంచాయతీపై బీజేపీ జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ శంషాబాద్ మండల మాజీ అధ్యక్షుడు కొమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విశ్వాసం ప్రకటించారు. రామానుజాపూర్ భారతీయ జనతా పార్టీకి కంచుకోట వంటిదని ఆయన స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని రామానుజాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి భారతీయ జనతా పార్టీ మద్దతు దారుగా ఆ పార్టీ సీనియర్ నేత ముడావత్ లావణ్య దేవేందర్ నాయక్ బరిలో నిలిచారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు సర్పంచ్ అభ్యర్థి లావణ్య దేవేందర్ నాయక్ తో కలిసి కవేలిగూడ గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు కొమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థి లావణ్య దేవేందర్ నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు సర్పంచ్ అభ్యర్థి లావణ్య దేవేందర్ నాయక్. ...ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని బొట్టుపెట్టి ఓట్ల కోసం అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆ పార్టీ శంషాబాద్ మండల్ మాజీ అధ్యక్షుడు కొమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.... రామానుజాపూర్ గ్రామపంచాయతీ స్థానాన్ని కైవసం చేసుకుంటామని విశ్వాసం ప్రకటించారు. రామానుజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలు మొదటినుండి భారతీయ జనతా పార్టీకి వెన్ను దన్నుగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం సర్పంచ్ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వ్ కావడంతో తమ పార్టీ నాయకురాలైన ముడావత్ లావణ్య దేవేందర్ నాయక్ ను సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలపడం జరిగిందన్నారు. ప్రజలు ఈసారి పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మద్దతు దారులను భారీ మెజార్టీతో గెలిపించాలని కొమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. భారతీయ జనతా పార్టీ మద్దతుదారులు పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధిస్తే గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతామని కొమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు.

### బొట్టుపెట్టి ఓట్ల కోసం అభ్యర్థించిన లావణ్య దేవేందర్

ఎన్నికల ప్రచారంలో భాగంగా రామానుజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కవేలిగూడ గ్రామంలో భారీ ర్యాలీగా వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి ముడావత్ లావణ్య దేవేందర్ నాయక్.... మహిళలకు బొట్టుపెట్టి ఓట్ల కోసం అభ్యర్థించారు. గడప గడపకూ వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి తనకు సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రాధేయపడ్డారు. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా ఎన్నుకోవాలని లావణ్య దేవేందర్ నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



### అమ్మా ఒక్కసారి ఓటేసి నన్ను గెలిపించరా”:అభ్యర్థి గొల్లపల్లి అశోక్



**షాద్‌నగర్, 5 డిసెంబర్ (నగర నిజం):** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి గొల్లపల్లి అశోక్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలను కలుసుకుంటూ, సమస్యలను తెలుసుకుంటూ, తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రచారంలో పాల్గొన్న మహిళలు భారీ స్థాయిలో మద్దతు తెలుపుతూ గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓట్ల కోసం ప్రచారం నిర్వహించారు. అమ్మ ఒకసారి ఓటేసి నన్ను గెలిపించరా.. గ్రామ అభివృద్ధి కోసం నా ఓటు బ్యాలెట్ పెట్టెలో వేయండి” అంటూ ఓటర్లను అశోక్ కోరారు. గ్రామ అభివృద్ధి, శుద్ధి నీరు, రోడ్లు, లైట్లు, డ్రైనేజ్ వంటి సమస్యలను పరిష్కరించేందుకు పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఈ ప్రచారంలో భాగస్వామ్యం అయ్యారు.

## అంతి రెడ్డి గూడ గ్రామంలో ఉంగరం గుర్తుకు ఓటేద్దాం

- గడ్డల మంజుల యాదగిరిని గెలిపిద్దాం



**షాద్‌నగర్, 5 డిసెంబర్ (నగర నిజం):** నందిగామ మండల పరిధిలోని అంతిరెడ్డి గూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా ఉన్న గడ్డల మంజుల యాదగిరి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామస్తులను కలుసుకుంటూ ఉంగరం గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అభివృద్ధి తమ లక్ష్యమని, గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని గడ్డల మంజుల యాదగిరి తెలిపారు. గ్రామస్తులు ఆమెకు విశేష స్పందన ఇస్తూ తమ మద్దతు ప్రకటించారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### చేగూర్‌లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్ మద్దతుగా ప్రచారం వేగం

- పాల్గొన్న మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్



**షాద్ నగర్, 5 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్ మద్దతుగా ప్రచారం వేగం పెరిగింది. ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్, మాజీ సర్పంచ్ మామిళ్ల సంతోషతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన వారు అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం మల్లేష్ గౌడ్ కృషి చేస్తారని, ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్ఖూడలో ధూమ్ ధామ్‌గా బీజేపీ నేత నానావాల్ కుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారం






- భారీ ర్యాలీతో వెళ్లి గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి కుమార్ యాదవ్

**రాజేంద్రనగర్,డిసెంబర్ 5 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్ఖూడ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత నానావల్ కుమార్ యాదవ్ ధూమ్ ధామ్ గా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి ఓటర్లను కలుసుకున్న కుమార్ యాదవ్..... సర్పంచ్ గా ప్రజలకు సేవ చేసేందుకు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్ఖూడ గ్రామంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు సర్పంచ్ అభ్యర్థి నానావల్ కుమార్ యాదవ్. ఉదయం నిద్ర లేవగానే గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించిన ఆయన... గడప గడపకూ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా తనను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారతీయ జనతా పార్టీ నేతగా తాను అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కుమార్ యాదవ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎన్నో పార్టీలకు అవకాశం ఇచ్చిన ప్రజలు ఈసారి భారతీయ జనతా పార్టీ మద్దతుదారుగా తనకు ఓటు వేసి గెలిపించాలని, సర్పంచ్ గా సేవ చేసేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని కుమార్ యాదవ్ ఓటర్లను ప్రాధేయపడ్డారు. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కుమార్ యాదవ్ వెంట ఎన్నికల ప్రచారంలో నర్ఖూడ మాజీ సర్పంచులు సున్ని గంటి సిద్ధులు, సున్ని గంటి సునీత, బీజేపీ సీనియర్ నేతలు నాగేష్ గౌడ్, కనకమామిడి కిట్టు, మెండే కుమార్ యాదవ్, స్థానిక నేతలు న్యాయవాది గూడెపు రాజేందర్, భాస్కర్, కుంచె కుమార్ గౌడ్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ వార్డు అభ్యర్థి పోచన్న కుమార్





- తెలంగాణ మలిదశ ఉద్యమకారుడికి కాంగ్రెస్ కండువా కప్పిన గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్
- పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులకు మద్దతుగా పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన పోచన్న గారి కుమార్

**రాజేంద్రనగర్,డిసెంబర్ 5 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ 8వ వార్డు అభ్యర్థి పోచన్న గారి కుమార్ యూటర్న్ తీసుకున్నారు. పోటీ నుండి తప్పుకుంటూ ఆయన కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. ఈ మేరకు పోచన్న గారి కుమార్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఆ పార్టీ సీనియర్ నేత గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్. కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి రవి నాయక్ ఆధ్వర్యంలో తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పోచన్న గారి కుమార్ ప్రకటించారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులను గెలిపించడానికి తాను కృషి చేస్తున్నానని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోచన్న గారి కుమార్ ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆయన 8వ వార్డు నుండి పోటీ చేస్తున్నారు. అయితే పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరందుకున్న తరుణంలో ఆయన యూటర్న్ తీసుకున్నారు. ఈ మేరకు కారు దిగి హస్తం గూటికి చేరిపోయారు. ఈ మేరకు శుక్రవారం నాడు కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి రవి నాయక్ ఆధ్వర్యంలో, పార్టీ సీనియర్ నేత గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పోచన్న గారి కుమార్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్.పాల్మాకుల్ గ్రామపంచాయతీ 8వ వార్డు నుండి బీఆర్ఎస్ మద్దతుదారుగా తాను నామినేషన్ వేసినప్పటికీ కాంగ్రెస్ పద్ధతుదారుగా బరిలో ఉన్న పెద్దచేరి కృష కు మద్దతుగా తాను పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ రవి నాయక్ తో పాటు 8వ వార్డు అభ్యర్థి పెద్ద చేరి కృష? గెలుపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన పోచన్న గారి కుమార్ ను గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ తో పాటు సర్పంచ్ అభ్యర్థి రవి నాయక్ అభినందించారు. సమిష్టిగా కృషిచేసి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించుకోవాలని గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఉమ్లా నాయక్, లాలూ నాయక్, గోపాల్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ వై.ప్రవీణ్ గౌడ్,నీళ్ల శ్రీధర్ గౌడ్ (కాంగ్రెస్ శంషాబాద్ మండల్ ప్రచార కార్యదర్శి), మహమ్మద్ జహంగీర్, జమీర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# కత్తెర గుర్తుకే మన ఓటు

- జంగ లక్ష్మమ్మ నరసింహ యాదవ్ గెలుపు లక్ష్యంగా ప్రచారం వేగం



**షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 5 నగర నిజం** నందిగామ మండల పరిధిలోని అంతిరెడ్డిగూడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి జంగ లక్ష్మమ్మ నరసింహ యాదవ్ తరఫున ప్రచారం జోరందుకుంది. మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్ పాల్గొని కత్తెర గుర్తుకు ఓటేయాలని గ్రామస్తులను కోరారు.ఇంటింటా ప్రచారం సందర్భంగా లక్ష్మమ్మ గ్రామస్థులతో మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం తాను పనిచేస్తానని హామీ ఇచ్చారు. శుద్ధి నీరు, రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, పేదల సంక్షేమం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని అమలు చేస్తానని తెలిపారు.ఈ ప్రచారంలో స్థానిక నాయకులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.డిసెంబర్ 11న జరగనున్న ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటేసి జంగ లక్ష్మమ్మ నరసింహ యాదవ్‌ను విజయం సాధింపజేయాలని నేతలు, మద్దతుదారులు గ్రామ ప్రజలను కోరుతున్నారు.

# వెంకమ్మగూడలో వేణుగోపాల్‌కు ప్రజల మద్దతు ఊపందింది



**షాద్‌నగర్, 5 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి గుండాల వేణుగోపాల్ మద్దతుగా ప్రచారం వేగం పెరిగింది. గ్రామస్తులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ వేణుగోపాల్‌ను గెలిపించాలని ప్రజల్లో ఆవగాహన కల్పిస్తున్నారు. ప్రజల సేవే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి ఉంటానని వేణుగోపాల్ హామీ ఇస్తున్నారని తెలిపారు. గ్రామంలో రోడ్లు, తాగునీరు, పారిశుధ్య సమస్యలు పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని వేణుగోపాల్ చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో యువకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు సర్పంచ్ అభ్యర్థి బుగ్గ సాలయ్య



**షాద్‌నగర్, 5 డిసెంబర్ (నగర నిజం):** నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బుగ్గ సాలయ్య శుక్రవారం శివాలయంలో, హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ముందుగా గ్రామ అభివృద్ధి కోసం దేవుడి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. గ్రామ ప్రజల ఆశీర్వాదం, దేవుని కృపతో విజయంసాధించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచ్ అభ్యర్థి బుగ్గ సాలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ముచ్చింతల్ సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి

- జొన్నాడ రాఘవేందర్
- లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి
- ఇంటింటికి తిరిగి ప్రజలను ఓట్లు అడిగిన గులాబీ నేత జొన్నాడ రాఘవేందర్






**రాజేంద్రనగర్,డిసెంబర్ 5 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారుగా సర్పంచ్ పదవికి తనను ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి, గులాబీ నేత జొన్నాడ రాఘవేందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చదువుకున్న యువకుడిగా సర్పంచ్ పదవి కోసం తనను ఎన్నుకుంటే ముచ్చింతల్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ గ్రామానికి చెందిన గులాబీ పార్టీ యువ నేత, పాలమాకుల్ సహకార బ్యాంకు డైరెక్టర్ జొన్నాడ రాఘవేందర్ ప్రస్తుతం ముచ్చింతల్ సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. గులాబీ పార్టీ మద్దతు దారుగా బరిలో నిలిచిన ఆయనకు లేడీస్ పర్స్ గుర్తు ను కేటాయించారు ఎన్నికల అధికారులు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు ముచ్చింతల గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓట్ల కోసం అభ్యర్థించారు జొన్నాడ రాఘవేందర్. ఇప్పటి వరకు ముచ్చింతల్ ప్రజలు ఎవరెవరికో అవకాశం ఇచ్చారని, ఒక్కసారి యువనేతదా తనకు అవకాశం ఇచ్చి చూడాలని విజ్ఞప్తి చేశారు. మహిళల పర్సు గుర్తుకు ఓటు వేసి గ్రామ సర్పంచ్ పదవికి తనను ఎన్నుకుంటే పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని జొన్నాడ రాఘవేందర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ముచ్చింతల గ్రామంలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పన కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలో అన్ని వర్గాల తో తనకు సత్సంబంధాలు ఉన్నాయన్న జొన్నాడ రాఘవేందర్.... పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తనను ఆశీర్వదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాల అభివృద్ధి కోసం పెద్దపీట వేసిందని, ప్రతి గ్రామంలో శాశ్వత ప్రాతిపదికన అంతర్గత సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించిందని జొన్నాడ రాఘవేందర్ గుర్తు చేశారు.ముచ్చింతల్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఈసారి ఎన్నికల్లో తనను సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బాలానగర్ పోలీసుల నాకా బంధీ





- రూ.లక్షకు పైగా చలాన్లు వసూలు, 19 వాహనాలు సీజ్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5 (నగర్ నిజాం ప్రతినిధి):** రానున్న నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణకు భాగంగా బాలానగర్ పోలీసులు భారీ స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నాకా బంధీ నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు గురువారం రాత్రి 9 గంటల నుంచి 12 గంటల వరకు బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్ పర్యవేక్షణలో సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్, రాజు కాలనీ దుర్గామాతగుడి ప్రాంతాలలో ఈ తనిఖీలు జరిగాయి.

### 60 మంది పోలీసులతో భారీ తనిఖీ:

ఈ డ్రైవ్‌లో ఏకంగా 60 మంది పోలీస్ సిబ్బంది పాల్గొని వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిశీలించారు. పత్రాలు లేని వాహనదారులపై జరిమానాలు విధించడంతో పాటు, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు.

### రూ.1,04,095/- చలాన్లు వసూలు:

ఈ నాకాబందీ సందర్భంగా మొత్తం 643 వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు, పెండింగ్ చలాన్ల రూపంలో రూ.1,04,095/- వసూలు చేశారు. వీటిలో 90 కార్లు, 39 ఆటోలు, 514 ద్విచక్ర వాహనాలు ఉన్నాయని సీఐ నర్సింహా రాజు తెలిపారు. పత్రాలు లేని 19 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

### తనిఖీలు కొనసాగుతాయన్న ఏసీపీ:

ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ, నూతన సంవత్సర వేడుకల సమయంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు. వాహనదారులు చట్టానికి అనుగుణంగా నడుచుకొని, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు వాడరాదని హెచ్చరించారు.

# గోపాల్‌నగర్‌లో 80 లక్షల బీటీ రోడ్డుకి శంకుస్థాపన





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5 (నగర్ నిజాం ప్రతినిధి):** కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అభివృద్ధి పనులు నిర్మాణాత్మకంగా, నాణ్యతతో, దీరకాలం మన్నికగా ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని అధికారులను ఆదేశించారు. కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని గోపాల్‌నగర్‌లో రూ.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అరకొరగా చేపడుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిధులు తక్కువైతే అవసరమైతే ప్రభుత్వం నుంచి అదనంగా నిధులు సమకూర్చేలా చర్యలు తీసుకుంటామని రమేష్ తెలిపారు. నాణ్యత లోపం లేకుండా, పనులు అరకొరగా చేయవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, ఫణీంద్ర, అరవింద్ రెడ్డి, పొడుగు అప్పారావు, శివ చౌదరి, రజిత, రామకృష?, రాజు ముదిరాజ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం



## నందివనపర్తి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా గోరటి వెంకటేశం నామినేషన్

- ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి, సంక్షేమానికి కృషి నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తా
- గ్రామ అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయం
- యువతకు విద్యా, ఉద్యోగ ఉపాధి కల్పనయే ధ్యేయం
- నందివనపర్తి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 5 ( నగరనిజం ) :** యాచారం మండలం నందివనపర్తి గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా గోరటి వెంకటేశం శుక్రవారం రిటర్నింగ్ అధికారుల సమక్షంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం మాట్లాడుతూ... నందివనపర్తి గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమని, యువతను ప్రోత్సహించాలని కోరారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే యువనాయకుడిని సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి ఓటు ద్వారా మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. అంతకుముందు నందీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ ఎత్తున ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్, సీనియర్ నాయకులు నర్సిరెడ్డి, కంబాలపల్లి లక్ష్మీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ మరణానికి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కారణం

మొదటి పేజీ తరువాయి

దీనిని తట్టుకోలేక శ్రీసాయి ఈశ్వర్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికి కుదించడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు.

# నా బాటలో ఒక్కరు నడిచినా సంతోషిస్తా





- సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి
- సమాజాన్ని సామాజిక సేవ వైపు నడిపించాలన్నదే నా తపన అని ప్రకటించిన కందకట్ల
- తల్లి కందకట్ల బుచ్చమ్మ ఆశీస్సులతోనే సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ప్రకటించిన సిద్దు రెడ్డి

**రాజేంద్రనగర్,డిసెంబర్ 5 (నగరనిజం ప్రతినిధి):** సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించడంలో ఎంతో ఆత్మ సంతృప్తి ఉంటుందని ప్రకటించారు ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దురెడ్డి. తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను చూసి ఏ ఒక్కరు మారినా సరే తన లక్ష్యం నెరవేరినట్లేనని ఆయన ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సుమారు 25 లక్షల రూపాయల సొంత నిధులతో కళాశాలలో మౌలిక సదుపాయాల తోపాటు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బాస్కెట్ బాల్ గ్రౌండ్‌ను నిర్మించారు కందకట్ల సిద్దు రెడ్డి. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన సిద్దు రెడ్డి... తన తల్లి కందకట్ల బుచ్చమ్మ రెక్కల కష్టంతో తాను జీవితంలో పైకి వచ్చినట్లు మరోసారి ప్రకటించుకున్నారు. తన తల్లి బుచ్చమ్మ కూరగాయలు అమ్మి తనను చిన్న గోల్కొండ ప్రభుత్వ బడిలో చదివించిందని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తాము కూర్చోవడానికి బెంచీలు లేక నేలపైనే ఇసుకలో కూర్చొని చదువుకునేవాడినని సిద్దు రెడ్డి జ్ఞాపకం చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే సర్కారు బడులను అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు సిద్దు రెడ్డి వెల్లడించారు. ఈ క్రమంలో శంషాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గూర్చి స్థానిక మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా తో పాటు కళాశాలకు చెందిన పలువురు బాలికలు తన దృష్టికి తీసుకొచ్చారని సిద్దు రెడ్డి వివరించారు. 300 మంది విద్యార్థులు చదువుతున్న కళాశాలలో ఒకే ఒక్క బాత్రూమ్ ఉండడం తనను ఎంతగానో కలచివేసిందని అందువల్లనే కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం తన వంతు కృషి చేసినట్లు సిద్దు రెడ్డి వివరించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు ఆడుకోవడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బాస్కెట్ బాల్ గ్రౌండ్ ను తీర్చిదిద్దడం జరిగిందని చెప్పారు. అయితే తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను చూసి సమాజంలోని ఏ ఒక్కరైనా మారి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడితే తన లక్ష్యం నెరవేరినట్లేనని సిద్దు రెడ్డి ప్రకటించారు. కళాశాలలో విద్యార్థులకు స్వఛమైన తాగునీటిని అందించాలన్నది తన తల్లి కందుకట్ల బుచ్చమ్మ ఆశయమని, ఆ విషయం తనతో చెప్పడం వల్ల విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫై ఫిల్టర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

### సిద్దు రెడ్డి బాటలో నడుస్తాం - ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

ఈ సందర్భంగా మాట్లాడిన కళాశాల విద్యార్థులు సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. జీవితంలో తాము పైకి ఎదిగితే సిద్దు రెడ్డి బాటలో నడుస్తామని పలువురు విద్యార్థులు ప్రతిన భూనారు. దీంతో సిద్దు రెడ్డి విద్యార్థులను అభినందించారు.



## బండోనీగూడలో పసుల బుచ్చయ్య కత్తెర గుర్తుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

### రెండో వార్డు నెంబర్ 2వ వార్డ్ అభ్యర్థి సురేఖల ఆంజనేయులు

షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 5 నగర నిజం నందిగామ మండల పరిధిలోని బండోనీగూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పసుల బుచ్చయ్య కత్తెర గుర్తుకు మద్దతుగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ





సందర్భంగా గ్రామంలోని 2వ వార్డ్ అభ్యర్థి సురేఖల ఆంజనేయులు గ్యాస్ పొయ్యి గుర్తుకు,మన ఓటు వేసి విజయం సాధింపజేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, శుద్ధి నీటి సమస్యలు, రోడ్డు విస్తరణ, కాలువల నిర్మాణం వంటి అంశాలను ప్రజల ముందుంచి మద్దతు కోరారు.ఈ ప్రచారంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు సహకరించారు. ఎన్నికల్లో కత్తెర గుర్తుకు తమ మద్దతు అందజేస్తామని గ్రామ ప్రజలు హామీ ఇచ్చారు.

# సేవ చేసే వారిని ఎన్నుకోండి...అండగా నేనుంటా

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- శంషాబాద్ (మం) లోని చౌదరిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- చౌదరిగూడ లో కాంగ్రెస్ అభ్యర్థి మల్చలం లక్ష్మీ లింగం తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,డిసెంబర్ 5 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగూడ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులను గెలిపిస్తే అభివృద్ధిలో తాను అండగా ఉంటానని రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా మల్చలం లక్ష్మీ లింగం తోపాటు కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు సూచించారు. శుక్రవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని చౌదరిగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి మల్చలం లక్ష్మి లింగం తో కలిసి ఆయన ర్యాలీ ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... గ్రామపంచా యతీ ఎన్నికల్లో అధికార పార్టీ పద్ధతుదారులను సర్పంచులుగా, పంచాయతీ సభ్యులుగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అధికార పార్టీ మద్దతు దారులను గెలివి స్తే గ్రామంలో సునాయాసంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కష్టపడి పనిచేసే వారిని, గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే వారిని పంచాయతీ ఎన్నికల్లో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు. కాంగ్రెస్ మద్దతుదారులను సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధికి తాను సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని ప్రజలకు ప్రకాష్ గౌడ్ భరోసా ఇచ్చారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి చౌదరిగూడ సర్పంచ్ గా మల్చలం లక్ష్మీ లింగం ను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజలకు సూచించారు. మరోవైపు సర్పంచ్ గా తనకు అవకాశం ఇస్తే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహాయ సహకారాలతో చౌదరి గూడ గ్రామాన్ని ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి మల్చలం లక్ష్మీ లింగం ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, కొడిగంటి చంద్రారెడ్డి, శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి,శంషాబాద్ మాజీ కౌన్సిలర్లు మహమ్మద్ జహంగీర్ ఖాన్, మేకల వెంకటేష్ ముదిరాజ్, సంజయ్ యాదవ్, తాజ్ బాబా, పార్టీ నేతలు మన్నే ప్రవీణ్, మన్నే లడ్డు తదితర పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా రాజమూర్ ఆంజనేయ స్వామి రథోత్సవం

- చింతచెట్టు శిఖరంగా వెలసిన శ్రీ ఆంజనేయస్వామి
- రథోత్సవంకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**డిసెంబర్ 5,(నగరనిజం ప్రతినిధి)**మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి రథోత్సవం శుక్రవారం రోజు ఉదయం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా జరిగింది.ప్రతి ఏటా మార్గశిర పౌర?మి రోజు స్వామివారి రథోత్సవం జరుగుతుందని,చిన్న రాజామూర్ ఆంజనేయ స్వామి చాలా మహిమగల దేవుడని ఆలయ అర్చకులు తెలిపారు.500 ఏళ్ల క్రితం వ్యాసరాజుల వారు స్వామివారిని ఇక్కడ ప్రతిష్టించారని తెలిపారు.గతంలో స్వామివారు తుంగభద్ర నది తీరాన రాజోలు గ్రామంలో ఉండేవారని, వరదల్లో స్వామివారు కొట్టుకుపోగా,రాజోలు గ్రామంలో రైతు పొలం దున్నేటప్పుడు స్వామివారి విగ్రహం కనబడడంతో ఇక్కడికి చిన్న రాజమూర్ కు తీసుకువచ్చి చింత చెట్టుమాను వద్ద ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు.ఏమైనా కోరికలు కోరి చింత చెట్టుకు ముడుపు కడితే కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం అని అర్చకులు తెలిపారు. ఆంజనేయ స్వామి రథోత్సవానికి 50వేల మంది భక్తులు హాజరవుతారని,20 రోజులుగా సాగే ఈ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలంగాణ,కరా?టక, మహారాష్ట్ర,ఆంధ్ర,తదితర ప్రాంతాల నుండి రెండు లక్షల మంది ప్రజలు తరలి వస్తారని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఈవో శ్యాంసుందర్ ఆచారి తెలిపారు. ఆంజనేయ స్వామి రథోత్సవానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE